## ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ వినూత్న కార్యక్రమం
- మ్యారేజ్ రిజిస్ట్రేషన్ దారులకు సర్టిఫికెట్ తో పాటు మొక్కలు అందజేత
- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



**ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

భావితరాల భవిష్యత్తుకు కోసం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన కొత్త పెళ్ళి జంటలకు మ్యారేజ్ సర్టిఫికెట్ తో పాటు మొక్కలు అందజేశారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక జీవన విధానంలో చెట్లను నరకడం,ప్లాస్టిక్ వాడకం వలన కాలుష్యంతో అనారోగ్యాల భారిన పడుతున్నామని,ఇలానే కొనసాగితే మానవ మనుగడే కనుమరుగవుతుం దని తస్లీమా అన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా వ్యవహరించి, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేం దుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తస్లీమా అన్నారు.

## జిల్లాలో కేటీఆర్ పర్యటన ఏర్పాట్ల పై ప్రజాప్రతినిధుల సమీక్షా



**ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కెటి రామారావు ములుగు పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై ములుగులో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు లింగాల రమణారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ కీలక పాత్ర

- రైతుకి 24గంటల విద్యుత్ యిచ్చిన ఘనత కెసిఆర్ ది
- ప్రజా పాలనకు అందరూ సహకరించాలి
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వుచ్చవాలలో జడ్పీ చైర్మన్



**ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ పాత్ర కీలకమైనదని ములుగు జడ్పీ చైర్మన్ జగదీశ్వర్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గార్డెన్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణలో ప్రశాంతి ఉత్సవాలలో భాగమైన విద్యుత్ శాఖ విద్యుత్ ప్రగతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ ది అని, ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలను తీసుకు వచ్చారని,ఆ సంస్కరణల మూలంగా ప్రపంచంలో అనేక పెట్టుబడి సంస్థలు ఈ రోజు తెలంగాణ వైపు చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ లోని ఈ ప్రజా పాలనకు అందరూ సహకరించాలి ఆయన అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువకులు

**మక్తల్ జూన్ 05 (తీన్మార్ న్యూస్):**



మక్తల్ నియోజవర్గం శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి సమక్షంలో దాదాపు 30 మంది మైనారిటీ యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి శాసనసభ్యులు ఆహ్వానించారు. చిట్టెం రాంమోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే, ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాత్రమే సాధ్యమవుతుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధిని చూసి తెలంగాణ రాష్ట్ర మరియు మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో తాము కూడా తమ వంతు భాగస్వామ్యులవుతాము అని వారు తెలిపారు.

# కనుల పండుగగా విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం







- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరు

**వరంగల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం ఆకుతోట కన్వెన్షన్ హాల్ లో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, అడిషనల్ కలెక్టర్ వాస్తవ్, ఆర్డీవో మహేందర్, ఎస్ఈ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, విద్యుత్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణకు ముందు కరెంట్ పరిస్థితి ఎలా ఉంది తెలంగాణకు వచ్చిన తరువాత ఎలా ఉంది అనేది మనం బేరీజు వేసుకోవాలన్నారు. త్యాగాల పునాదుల మీద 12వందల మంది అమరుల అయ్యి, కేసీఆర్ చావు నోట్లోకి పోయి తెలంగాణ సాధించారన్నారు. తెచ్చిన తెలంగాణ ఆగం కావద్దని కేసీఆర్ పట్టుబట్టి బంగారు తెలంగాణ దిశగా నడిపారన్నారు. 29క్రాప్స్ లో ముందు నిలిపిన ఘనుడు కేసీఆర్. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని 24గంటల కరెంట్ అందిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాట్లాడారు. గతపాలకులు 6 నుండి 8 గంటలు కరెంట్ ఇచ్చే వారు, ఆ కరెంట్ కూడా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి, తేలంగాణ రాకముందు ఇండస్ట్రీస్ కు పవర్ హాలిడేస్ ఇచ్చే వారు, ప్రజలకు విద్యుత్ ఎలా అందించాలనే ఆలోచనతో కేసీఆర్ నిరంతరం శ్రమించి నేడు 24 గంటల కరెంట్ అందిస్తు దేశంలోనే అగ్రభాగాన నిలుపుతున్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ఇండస్ట్రీలకు పవర్ హాలిడేస్ వారానికి రెండు రోజులు సెలవు ఇచ్చే వారు, తెలంగాణ వచ్చాక నేడు పవర్ హాలిడేస్ లేవు ఇండస్ట్రీలకు నిరంతర విద్యుత్ ఇస్తున్న గొప్ప రాష్ట్రం తెలంగాణ, నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్స్ సబ్సిడీ విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం, రజకులకు,దళితులు 101 యూనిట్స్ సబ్సిడీ విద్యుత్ అందిస్తూ కేసీఆర్ తమ ఉధారతను చాటారన్నారు. గతంలో గంటల కొద్దీ విద్యుత్తు కోత ఉండేది ప్రజలు, రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు, గతంలో ఇండస్ట్రీలు, ప్రజలు ఇన్వర్టర్స్, జనరేటర్లు మీద ఆధారపడాల్సి వచ్చేది, వచ్చిరాని కరెంట్ తో మోటార్లు, ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోయేవి, నాడు కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెల్వని పరిస్థితి, రైతన్నలు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేసే వారు, నేడు కేసీఆర్ నాయకత్వాన తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని, నేడు రైతులకు ప్రజల వినియోగం కోసం 24 గంటల కరెంట్ అందిస్తూ ప్రజల, రైతుల గోస తీర్చిన మహనాయకుడు కేసీఆర్ అని ఈ సందర్భంగా తెలిపారు. నాడు రైతన్నలకు రాత్రులు కరెంట్ ఇస్తే పంటలకు నీరు పెట్టడానికి వెళ్తే పాము కాటుకు రైతులు బలయ్యే వారు నేడు ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రాకముందు 18 లక్షల విద్యుత్ వినియోగదారుల ఉండేవారు నేడు 26 లక్షలు వినియోగదారులు ఉన్నారు., గతంలో ఎస్సి, ఎస్టీలకు 50 యూనిట్ల మేర సబ్సిడీ ఇచ్చే వారు నేడు 101 యూనిట్ల సబ్సిడీ తెలంగాణ సర్కారు అందిస్తుంది, తెలంగాణ రాకముందు నాయిబ్రహ్మనులు, రజకులు విద్యుత్తు సబ్సిడీ లేదని తెలిపారు. నేడు 250 యూనిట్ల మేర కరెంట్ ఉచితంగా తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది, విద్యుత్ కోతల నుండి అధిగమించుకొని గొప్పగా నేడు కరెంట్ ఇచ్చుకుంటున్నామన్నారు. రైస్ మిల్లర్స్ ఎచ్.పి 99 నుండి 125 మార్చాలని కొరగానే 6 లక్షల వరకు లాభం జరుగుతుందని, అసెంబ్లీలో మాట్లాడి సమస్య పరిష్కారం చూపామన్నారు. అన్ని వర్గాలను కాపాడుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకొని ఉంది, విద్యుత్తు ఉద్యోగులు కాంట్రాక్టు బేసిక్ నుండి రెగ్యులర్ చేసిర్రు, విద్యుత్ ఉద్యోగులకు జీతాలు పెంచిర్రు, కేసీఆర్ ఇంట్లో పెద్ద మనిషి లాగా గొప్పగా తెలంగాణ మార్చారన్నారు.

–మన ప్రభుత్వం చేసే సంక్షేమ అభివృద్ధి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరి పై ఉంది. కాంగ్రెస్ వాళ్ళు వాళ్లకు వాళ్ళు తన్నుకుంటుర్రు వాళ్ళు మనకేం చేస్తారన్నారు. బీజేపీ వాళ్ళు దేవుళ్ళ పేర్లు చెప్పి పంచాయితీ పెడుతున్నారన్నారు. ఈ కార్యాక్రమానికి డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా విద్యుత్ అధికారులు,విద్యుత్ సబ్సిడీ పొందిన రజకులు, నాయి బ్రాహ్మణులు, ఎస్సి,ఎస్టీలు, చెర్మన్, వివిధ సంఘాల నాయకులు, ప్రభుత్వ మద్దతు దారులు, డివిజన్ అధ్యక్షులు, కేసీఆర్ అభిమానులు, బిఆర్ఎస్ బలగం తదితరులు హాజరయ్యారు.

# పాలేరు కాంగ్రెస్ దే : రాయల నాగేశ్వరరావు





- పాలేరు నుండే కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడతా

**పాలేరు, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి మరోసారి పాలేరు కాంగ్రెస్ కంచుకోటని నిరూపిస్తా. ఎమ్మెల్సీ ఓడిపోతామని తెలిసినా ప్రజా ప్రతినిధుల వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియచేసేందుకే పోటీ చేసిన 90 ఓట్లు ఉన్న కాంగ్రెస్కు 230 ఓట్లు రావడంతోనే నైతిక విజయం కాంగ్రెస్దే అని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఒక్కానించారు. తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన సంచన వ్యాఖ్యలకు తెరదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కుటుంబం కమ్యూనిస్టు కుటుంబం అయిన తానెప్పుడు ఆ పార్టీ సభ్యుని కాదని గుర్తు చేశారు. గత తొమ్మిదేళ్లుగా పార్టీ కష్ట కాలంలో ఉండగా పార్టీకి సేవ చేసిన ప్రతి కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసినా ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేసేందుకు ఎన్నికల నిలబడ్డ. ఎన్నికల సమయంలో ఎంతోమందిని డబ్బులకు ప్రలోభ పెట్టిన, బెదిరింపులుగా దిగిన , ప్రయత్నంలో లోపం లేకుండా బరిలో దిగాను అన్నారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలు ముందుండి నడిపాను. కష్టకాలంలో వెన్నంటే నిలబడిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రావన్న రోజులు పాలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని ఆశ భావం వ్యక్తం చేశారు. వ్యాపారంలో ఉండడంతో పలు పార్టీల చెందిన వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. రైతులకు ఏం చేశారని రైతు ఉత్సవాలు జరుపుతున్నారనీ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా వర్కటం జగన్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మక్తల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్ ):**



బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం మక్తల్ పట్టణంలోని తన నివాసంతో పాటు మాధవార్ ఉట్కూర్ లలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యకర్తల సమక్షంలో వర్కటం జగన్నాథ్ రెడ్డి దంపతులు కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గార్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు 5000 రూపాయల సహాయం అందించారు అలాగే మాగనూరు మండలం వర్కూర్ గ్రామంలో వి జె ఆర్ ఫౌండేషన్ తరపున ఇటీవల 8 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన తాగునీటి పైప్లైన్ పనులు చేసినందుకు ఆ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులకు శాలువాతో సన్మానించి నగదు ప్రోత్సాహక ము అందించారు.



## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ 8 9 10తేదీ లలో జరిగే పండుగ పోస్టర్ ను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మరియు వరంగల్ జిల్లాపరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, మాత్స్య శాఖ జిల్లా అధికారి రావిశెట్టి అవినాష్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టస్వామి ఘనపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య జిల్లా ప్రచార కార్యదర్శి చిలుకల పాణి జిల్లా డైరెక్టర్ బొల్లావేణి మొగిలియ్య జిల్లా కార్యదర్శి జోరు వెంకటేశ్వర్లు జంగేడు చైర్మన్ తూటి దేవేందర్ చిట్యాల మండల అధ్యక్షులు పుట్ట మొగిలి నాయకులు జోరు నరేష్ జోరు రాజు చెక్క శంకర్ మాత్స్య ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రైతు రుణమాఫీ వెంటనే చేయాలి

- వేలాది మంది రైతులు పోస్ట్ కార్డ్ ద్వారా కెసీఆర్ కు ఉత్తరాలు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి, జూన్ 05 (తీన్మార్ న్యూస్): నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో పోస్ట్ కార్డ్ ఉద్యమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొనీ మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతులకు రుణ మాఫీ చేయాలని, వేలాది మంది రైతులు పోస్ట్ కార్డ్ ద్వారా కెసీఆర్ కు ఉత్తరాలు రాయడం జరుగుతుందని, మేనిఫెస్టో లో లేని రైతుబందు ఇస్తున్నాము అని రైతులను ఉద్దేశించి అనడం సమంజసం కాదు, ఏపార్టీ ఐనా మేనిఫెస్టోలో ప్రకటించినవి చేసి అదనంగా చేస్తే సంతోషిస్తారు కాని రైతు రుణ మాఫీ చేయకుండా రైతు బందు ఇస్తున్నామని ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అనడం సమాజసం కాదు అన్నారు. గత 5 సంవత్సరాల క్రితం బ్యాంకులో రైతులు తెచ్చిన అప్పులు పెండింగు వలన అదనపు భారం పడి తెచ్చిన అప్పు రెండింతలు అవుతుంది. విషయం తెలుసుకోకుండా ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి రైతులను కించపరిచే విధంగా మాట్లాడటం మంచిది కాదనీ, రైతులు తెచ్చిన అప్పు బ్యాంకు ఖాతాలు చూస్తే మంచిది అని గుర్తు చేస్తున్నాను అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం అమ్ముకొని నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడం వలన రైతులలో గందరగోళ పరిస్థితి నెలకొంది, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2,00,000 రూ. రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, యస్.సి సెల్ నాయకులు సూరేపల్లి రవి, రాయబారపు సంజీవరావు, జడ కోటేశ్వరరావు, జడ రమేష్ చిలకల లింగయ్య, ధనవత్ సైదులు, జడ వెంకటేష్, సప్పిడి వీరబాబు, జడ వినయ్, వాకదని లింగయ్య, తిరపయ్య, పాపారావు, మారయ్య నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాధ్, గుగులోతు మోహన్, ధనవత్ సంతోష్, కర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జెర్రిపోతుల అంజనీని అభినందించిన మాణిక్ రావ్ ఠాక్రే



**నేలకొండపల్లి, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 79వ రోజు అచ్చంపేట నియోజకవర్గంలో కోనసాగుతున్న పాదయాత్రలో భట్టి విక్రమార్క తో కలిసి అడుగులో అడుగు వేస్తూ వెళ్తున్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీనీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయానికి బ్యాటరీ వాహనాలు అందజేసిన ఎస్బిఐ

**యాదగిరిగుట్ట, జూన్ 05(తీన్మార్ న్యూస్):**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి భక్తులకు సేవలు అందించేందుకు ఎస్బిఐ వారు బ్యాటరీ వాహనాలను సోమవారం అందజేశారు. సుమారు 7 లక్షల రూపాయల విలువైన మూడు వాహనా లను అందించగా ఆలయ వీధుల్లో భక్తుల కు సేవలందించేందుకు వీటిని వినియోగించనున్నారు. ఎస్బిఐ వాహనాలు అందించడం పట్ల ఆలయ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. భక్తులు ఆనందించారు.

# నిరంతర విద్యుత్తే తెలంగాణ ప్రగతికి సోపానం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూర్ కళ్లెంజంగారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ సభలో రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్య క్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి తెలంగాణ రాష్ట్ర వెలుగుల పంట అని,నిరంతర కరెంటుతోనే తెలంగాణలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా 24గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని,తెలంగాణ వస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరేసే పరిస్తితి వస్తుందని గత నాయకులు చేసిన హేళన మాటలను వమ్ము చేసిన నాయకుడు కేసీఆర్ అని, అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేసి చూపిస్తున్న దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు.గతంలో 11సబ్ స్టేషన్లు ఉన్న మన నియోజకవర్గం ఇప్పుడు 33 సబ్ స్టేషన్లతో కళకళలాడుతుందని, ముఖ్యంగా రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చే దేశంలో ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు,జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డి ఈ యాదగిరి, ఎంపిపిలు,జడ్పిటిసిలు, చైర్పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండలంలో ర్యాలీ



**మఖ్తల్, జూన్ 05 ( తీన్మార్ న్యూస్):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్వ మండలంలోని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐక్య రాజ్య సమితి బీట్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ నిషేధిద్దాం అనే సందేశంతో ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కలిగిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సమా జాన్ని చైతన్యం చేసేందుకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. జీవజాతుల మనుగడకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే పలు నష్టాల గురించి తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను మూగజీవాలు తిని మృత్యువాత పడుతున్నా యని, కాల్చి వెలువడే విష వాయువులతో ఓజోన్ పొర కు నష్టం కలిగి తద్వారా అనేక క్యాన్సర్ వ్యాధులు కారణం అవుతుంద`న్నారు. రోడ్లపై వేస్తే నాళ్ళల్లో చిక్కుకొని దోమల ద్వారా విష జ్వరాలు వస్తాయని అన్నారు.

## పిట్టల రవీందర్ కు సన్మానం



**మక్తల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్ ):**

మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు చందాపూర్ లో, ఫిషరీస్ మార్కెట్ కమిటీ రిజిస్ట్రేషన్ కు సహకరించాలని చందాపూర్ పిషరస్ మార్కెట్ అధ్యక్షులు హొటల్ వెంకటేష్, హైదరాబాదులోని మత్స్యశాఖ భవనంలో మత్స్యశాఖ చైర్మన్ పిట్టల రవీందర్ని కలిసి మెమోరాండం అందజేసి అనంతరం సన్మానం చేశారు. చేపల వేట జీవన ఆధారంగా బతుకుతున్న మాకు ఫిషరీస్ సొసైటీ ఏర్పాటు చేస్తే జీవన్ ఉపాధి కలుగుతుందని హొటల్ వెంకటేష్, మత్స్య శాఖ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు చైర్మన్ పిట్టల రవీందర్, సానుకూలంగా స్పందించారని అన్నారు.

## నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ని కలిసిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ మురళీధర్ రావుని ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని కొత్త గూడ గంగారాం మండలాల ప్రజలు సాగు, నీరు లేక పంటలు పండక కరువు కోరల్లో కొట్టు మిట్టుడుతున్న పరిస్థితి ఉందని తలపునే గోదావరి ఉన్న మా ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వడం లేదని కొత్త గూడ గంగారాం మండలాలకు సాగు నీరు త్రాగు నీరు అందించుటకు పాకాల చెరువులో లిఫ్ట్ చేయాలని సీతక్క లేఖలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మురళీధర్ రావు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## సందీప్ పార్థివ దేహానికి నివాళు లర్పించిన మండల అధ్యక్షులు జయరాం

**మంగపేట, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

మంగపేట మండల నర్సాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో స్వర్గస్తులైన నారా సందీప్ పార్థివ దేహానికి నివాళులర్పించి పరామర్శించి అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సి జిల్లా ప్రధాన కార్యదర్శి దిగొండ కాంతారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బిసి సెల్ మండల అధ్యక్షులు



ముత్తినేని ఆదినారాయణ, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మండల మీడియా ఇంచార్జ్ కర్రీ నాగేంద్రబాబు, సీనియర్ నాయకులు తుడి భగవన్ రెడ్డి, బసరికారి హరికృష్ణ ,గంగెర్ల రాజరత్నం, లంజపల్లి నర్సయ్య, బోడ రామచంద్రు, బంటు రాజు, ఎల్పీ కిరణ్ తదితరులు హాజరయ్యారు.

## వాహ్.. మీకెవరూ సరిలేరు

- **మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు**

**పెబ్బేరు, జూన్ 05(తీన్మార్ న్యూస్):**

వారందరిదీ ఒకే గ్రామం, వాళ్లకు ఓ వేదిక ఉంది.గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. అయితే, అతడిది నిరుపేద కుటుంబం మృతుడికి నలుగురు కూతుర్లు,ఒక కుమారుడు, ఇటీవలే నాలుగు రోజుల క్రితం పెద్ద కుమార్తె వివాహం చేశారు. పచ్చని పందిరి ఆరకముందే అతను తనువు చాలించాడు. దీంతో మృతుడి కుటుంబానికి సాయమందించాలని అనుకున్నారు. అనుకున్నట్లుగా సాయం చేసి సరిలేరు మీకెవ్వరనిపించారు.

**వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా,**

పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామంలో ఆదివారం పెండ్లింట విషాదం సంభవించింది. నాలుగు రోజుల కిందటే ఘనంగా కూతురి పెండ్లి చేసిన ఓ తండ్రి బాపన్ పల్లి శ్రీను గుండె పోటుకు గురై హఠాన్మరణానికి గురయ్యాడు. దీంతో ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగి పోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన బాపనిపల్లి శ్రీను కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత



సాయాన్ని చేయాలని నిర్ణయించారు. వాట్సాప్ గ్రూపులో మృతుడి కుటుంబానికి అండగా ఉండాలని, ఆర్థిక సాయం చేయాలని కోరారు. తక్షణమే అతని కులానికి చెందిన బాపనిపల్లి యూత్ సభ్యులు 40వేల రూపాయలు, మేస్త్రి సంఘం సభ్యులు 15వేలు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి 10వేలు, కృష్ణారెడ్డి 6వేల500, వాసుదేవారెడ్డి 6వేలు, ఆటో యూనియన్ సభ్యులు 5వేలు, భరత్ కుమార్ రెడ్డి 5వేలు, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి 2వేలు, గొల్ల రాముడు 2వేలు,గ్రామస్తులు తమకు తోచినంతగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సాయం అందించారు. పేద కుటుంబాన్ని ఆదుకున్న సభ్యులను, నాయకులను గ్రామస్తులు అభినంధిస్తున్నారు.

## విద్యుత్ షాక్ తో కోడే దూడ మృతి



**పెబ్బేరు, జూన్ 05(తీన్మార్ న్యూస్):**

విద్యుత్ షాక్ తో ఓ కోడే దూడ మృతి చెందిన ఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడం గ్రామానికి చెందిన రైతు బత్తుల శివన్న కోడే దూడ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో మేత మేయడానికి వెళ్లగా గ్రామంలోని వ్యవసాయ పొలంలో తన కోడే దూడ చనిపోయి ఉంది. తన కోడే దూడ ఎత్తుగా ఉండడంతో కరెంట్ తీగలు కిందికి ఉండడం వల్ల కరెంట్ షాక్ తో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు కోడే దూడ విలువ రూ.30 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## గ్రామ అభివృద్ధి కోసం అందరం పాల్పడాలి



- **గ్రామ సర్పంచ్ ముక్కాముల సుమలత**

**అడ్డగూడూరు, జూన్ 05(తీన్మార్ న్యూస్):**

`హదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో మొదటి వార్డు ప్రజలు నీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బంది పడుతున్న విషయం మొదటి వార్డు సభ్యులు ముక్కాముల యాదలక్ష్మి-లింగయ్య గ్రామ సర్పంచ్ అలాగే పాలకవర్గం సభ్యులతో చర్చించగా వెంటనే స్పందించి మొదటి వార్డులో బోరు వేయించిన సర్పంచ్ ముక్కముల సుమలత, అలాగే పాలకవర్గం సభ్యులు అనంతరం సర్పంచ్ ముక్కాముల సుమలత మాట్లాడుతూ ఈ వార్డుకు నీటి కొరత ఉందని ఈ ప్రాంతానికి నీరు ఇవ్వడమే ఉద్దేశంగా రాపాక గ్రామ పాలకవర్గం నిర్ణయించుకొని బోరు వేశారని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు గ్రామ యువత పాల్పడాలని గ్రామ సర్పంచ్ ముక్కముల సుమలత అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఊట్కూరు వెంకటేష్, వార్డు సభ్యులు చిప్పలపల్లి శైలజ పరశురాములు, సూరారం గోపాలస్వామి, గ్రామస్తులు ముక్కాముల నర్సయ్య, చిప్పలపల్లి అంజయ్య, బోనుగా పిచ్చిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డులకు న్యాయం చేసేది ఎప్పుడు

- **1వ తేదీన పోలీసు ఉద్యోగులకు జీతం ఇచ్చే దమ్ముందా**
- **బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందనే ఆనందాన్ని 9 ఏళ్లలో ఒక్కసారి కూడా సీఎం కేసీఆర్, ప్రభుత్వం ప్రజలకు చూపించలేకపోయిందని బీఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ఆరోపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హెూంగార్డులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని, అది ఎందుకు నెరవేర్చలేకపోయారో రాష్ట్రంలో ఉన్న హెూంగార్డులకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. హెూంగార్డులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా లాంటి సౌకర్యాలు కల్పించి కడుపులో పెట్టుకుని చూసుకుంటామని కెసిఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆరోపించారు. విధి నిర్వహణలో హెూంగార్డ్ ఒకవేళ మరణిస్తే కారుణ్య నియామకాలలో వారి



కుటుంబ సభ్యులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రాణ త్యాగం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్, పదవీ త్యాగం చేసిన డిఎస్పి నళిని, ఆంధ్ర పాలకులను ఎదిరించిన ఏఆర్పిసి శ్రీనివాస్ గౌడ్ ల గురించి ఎవరు మాట్లాడ్తలేరు. ఎందుకు వీళ్లు బహుజన బిడ్డలనేనా చిన్న చూపు అట్లనే హెూంగార్డుల వేతనాలు, రెక్యులరైజేషన్ ఏమైంది. 2012వ సంవత్సరం ఎస్ఐ బ్యాచ్ కు చెందిన వారికి ఎందుకు ప్రమోషన్లు ఇవ్వడం లేదో ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో పోలీసులకు ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, డిఏలు సకాలంలో ఇవ్వక పోవడానికి గల కారణాలు ఏంటో ఇకనైనా చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసు ఉద్యోగులకు ప్రతినెల ఒకటోవ తారీకు జీతాలు ఇచ్చుకోలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

## 'పేట' మున్సిపాలిటీకి పర్యావరణ అవార్డు..

**సూర్యాపేట టౌన్, జూన్ 05(తీన్మార్ న్యూస్):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘము, సూర్యాపేట లో అవలంభిస్తున్న ఘన వ్యర్ధ మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తీసుకుంటున్న చర్యలలో భాగంగా స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జారీ చేసిన స్టేట్ అవార్డు ను రాష్ట్ర పశు సంవర్ధక శాఖా మంత్రి వర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర దేవాదాయ, న్యాయ, ఫారెస్ట్, ఎన్విరాన్ మెంట్ శాఖా మాత్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ పి.రామానుజుల రెడ్డి అవార్డును స్వీకరించారు.






## ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు మృతి

- గద్వాల జిల్లాలో విషాదం
- తల్లిదండ్రులకు తీరని కడుపు కోత



**జోగులాంబ గద్వాల జిల్లా, జూన్ 05(తీన్మార్ న్యూస్):**

జోగులాంబ గద్వాల జిల్లాలో విషాదం నెలకొంది. సరదాగా ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు మృతి చెందారు.మానవపాడు మండలం పల్లెపాడు శివారులోని కృష్ణా నదిలో ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు చనిపోయారు. వీరిలో ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. చనిపోయిన వారిని అఫ్రీన్(17), సమీర్(8), నౌషిన్(7), రిహన్(15)గా గుర్తించారు. మృతులంతా ఇటిక్యాల మండలం వల్లూరు గ్రామానికి చెందిన వారు.వీరు కొన్నాళ్ల క్రితమే కర్నూలుకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. వివాహ శుభకార్యం నిమిత్తం మానవపాడు మండలం బోరెల్లి గ్రామానికి రెండు రోజుల క్రితం వచ్చి కుటుంబ సమేతంగా బంధువులతో కలిసి మెలిసి గడిపారు. కృష్ణా నదిని చూసేందుకు సమీపంలోని పల్లెపాడు శివారులో ఉన్న నది వద్దకు 11మంది ఆటోలో వెళ్లారు.అక్కడకు వెళ్లిన తర్వాత స్నానం చేయాలని భావించి లోపలికి వెళ్లారు. లోతట్టు ప్రాంతానికి వెళ్లడంతో అక్కడే ఉన్న బురదలో ఇరుక్కుపోయారు.దీంతో బయటకు రాలేక ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారే కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. అప్పటి వరకూ ఎంతో సంతోషంగా ఉన్న పిల్లలు విగతజీవిగా పడి ఉండడాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలు బాదుకున్నారు. పిల్లలను చూసి బోరున విలపించారు.

## పోలీసుల తీరు మార్చుకోవాలి చెన్న రాములు




**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

టిఎస్పిఎస్సి బోర్డును రద్దు చేయకుండానే, పేపర్ లీకేజీ సమస్య పూర్తిగా పరిష్కారం కాకుండానే 30 లక్షల మంది నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ నిర్వహిస్తున్న పరీక్షలకు వ్యతిరేకంగా బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మొండిగా పరీక్షలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ టిఎస్పిఎస్సి ని ముట్టడించిన బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను, ప్రత్యేకించి మహిళా పోలీసులు లేకుండానే మహిళా నాయకురాళ్లను అక్రమంగా అరెస్ట్ చేసి అసభ్యంగా, గల్లా పట్టి ఈడ్చుకెళ్తూ అగౌరపర్చిన పోలీసుల దమనకాండను బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. ఆయన నివాసగృహంలో ఈరోజు సాయంత్రం 4.00 గం.లకు విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అసలు నిందితులు, బడా నేతలు బయటపడకుండా జాగ్రత్త పడుతూ కేసును సిబిఐ కి అప్పగించకుండా సిట్ కు అప్పగించిందని తీవ్రంగా విమర్శించారు. లీకేజీ అయిన పరీక్షలో ఉత్తీర్ణులైన టాపర్ల లిస్ట్ బయట పెట్టమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా పెడచెవిన పెట్టినందున బీఎస్పీ పార్టీ తరపున టిఎస్పిఎస్సి ని ముట్టడించె తప్పని పరిస్టితిని కల్పించి, బీఎస్పీ ఉద్యమ కారులపై నియంతృత్వంగ వ్యవహరించడం బారాసా ప్రభుత్వానికి పోగాలం దాపురించిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, వంశీకృష్ణ,కాటిక కుర్మయ్య, గందం రమేశ్ పాల్గొన్నారు.

## మరణించిన వ్యక్తికి మరల ఓటు నమోదు చెయ్యమంటున్నారని ఫిర్యాదు

**రాజాపేట, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

మరణించిన వ్యక్తి ధ్రువీకరణ పత్రం లేకుండా తొలగిస్తే తిరిగి ఓటు నమోదు చేయాలని తహసిల్దార్ ఆదేశిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని బిఎల్ఓ లు సోమవారం నాయబ్ తహసీల్దార్ వెంకటరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. బిఎల్వోలు వినతి పత్రం అందించిన అనంతరం వివరాలు తెలిపారు. మరణించిన వారి, వివాహం జరిగిన వారి, డబుల్ ఓట్లు ఉన్నవారి ఓట్లను ఇంటికి వెళ్లి స్వయంగా నిర్ధారించుకొని తొలగించినామని చెప్పారు. కాగా నిబంధనల ప్రకారం అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు జతపరిచి తొలగించాలని తహసీల్దార్ పొదిల రవికుమార్ తెలియజేస్తున్నట్లు చెప్పారు. లేనిపక్షంలో తిరిగి ఓటు నమోదును చేపట్టాలని లేకపోతే ఫామ్ సిక్స్ ద్వారా నమోదు చేయాలని ఇది సబబు కాదని వారు తెలిపారు.




# ఆర్ఎస్ఆర్‌లో 'డాట్లు' ఉన్నా అది ప్రభుత్వ భూమి కాదు

- పట్టా ఉన్న వ్యక్తి పేరు ఆర్ఎస్ఆర్‌లో లేకపోయినా అతనే యజమాని
- పట్టా లేనప్పుడే రెవెన్యూ రికార్డులను ఆధారం చేసుకోవాలి
- పట్టాదారు వివరాలు ఖాళీగా ఉన్నా యాజమాన్యపు హక్కులు కోరొచ్చు
- యాజమాన్యపు సర్టిఫికెట్లు ఉన్న రక్షిత కౌలుదారే అసలైన యజమాని
- నిరుపయోగ, అసెస్డ్, అన్ అసెస్డ్ భూములన్నీ ప్రభుత్వ భూములు కావు
- 12 ఏళ్లకుపైగా భూమి స్వాధీనంలో ఉంటే దాని బదలాయింపు కోరొచ్చు
- న్యాయవాది ఎస్.ఆర్. ఆంజనేయులు

**తీన్మార్ మేళ్కొలుపు, జూన్ 05 (తీన్మార్ న్యూస్):**

ఆంధ్రా, తెలంగాణలోని పాతకాలపు భూ వివాదాలకు పరిష్కారం చూపుతూ, బోర్డు స్టాండింగ్ ఆర్డర్‌ల కింద మంజూరు చేసిన పట్టా భూమిపై సంపూర్ణ హక్కును కల్పిస్తుందని ఏపీ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పు ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు వివరాలను పొందుపరిచేందుకు ఉద్దేశించిన కాలమ్‌ను ఖాళీగా వదిలి వేసినంత మాత్రాన, అందులో డాట్లు పెట్టినంత మాత్రాన ఆ భూమి ప్రభుత్వ భూమి కాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2014 సం.లో తేల్చి చెప్పిందని న్యాయవాది ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. భూమికి సంబంధించి ఎవరి పేరు మీదైతే పట్టా ఉంటుందో, ఆ వ్యక్తే ఆ భూ యజమాని అవుతారని స్పష్టం చేశారు. పట్టాదారు వివరాలను ఎందుకు సంబంధిత కాలమ్‌లో నమోదు చేయలేదో వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హైకోర్టు తన తీర్పులో పేర్కొందన్నారు. పట్టా లేనప్పుడు మాత్రమే రెవెన్యూ రికార్డులను ఆధారంగా చేసుకోవాలని అధికారులను ఆదేశించింది. అంతేకాక యాజమాన్యపు హక్కును సూచించే పట్టా లేదా గ్రాంట్ లేకుండా ఓ వ్యక్తి స్వాధీనంలో భూమి 12 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉంటే ఆ భూమిని తన పేరు మీద బదలాయించాలని కోరే హక్కు ఆ వ్యక్తికి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసిందని అసైన్డ్ భూమిపై పలు అమ్మకపు లావాదేవీలు జరిగి ఉంటే యాజమాన్యపు హక్కు కోరేందుకు అవి ఆధారం అవుతాయని, దీనిపై అభ్యంతరం ఉంటే ప్రభుత్వమే సివిల్ కోర్టుకెళ్లి తేల్చుకోవాల్సి ఉంటుందని తెలిపింది. 18-6-1954 ముందు ఆంధ్ర ప్రాంతంలో అసైన్‌మెంట్ ఇచ్చి ఉంటే 25-7-1958కి ముందు తెలంగాణ ప్రాంతంలో లావణీ పట్టా జారీ చేసి ఉంటే ఆ భూములపై అసైనీకి పూర్తి యాజమాన్యపు హక్కులుంటాయని స్పష్టం చేసింది. అంతేకాక మార్కెట్ విలువ చెల్లించి లావణీ పట్టా పొందిన వ్యక్తి ఆ భూమిని ఎటువంటి ఆంక్షలు లేకుండా అమ్ముకోవచ్చునని తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఇటీవల చారిత్రక తీర్పును వెలువరించారు. రెవెన్యూ రికార్డులను ఆధారంగా చూపుతూ భూముల యాజమాన్యపు హక్కుల విషయంలో ముఖ్యంగా గ్రామాల్లోని రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న రెవెన్యూ అధికారులకు ముక్కుతాడు వేసే దిశగా హైకోర్టు ఈ 127 పేజీల తీర్పు వెలువరించింది. రెవెన్యూ అధికారులు తమ భూముల విషయంలో తమ యాజమాన్యపు హక్కులను నిరాకరిస్తుండటంపై రాష్ట్రంలో వేర్వేరు జిల్లాలకు చెందిన రైతులు, భూ యజమానులు హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డి, అన్ని వ్యాజ్యాల్లో కలిపి ఉమ్మడి తీర్పునిచ్చారు. కాలానుగుణంగా ఆస్తులు వ్యక్తుల చేతులు మారుతూ వచ్చాయి. రికార్డులను నిర్వహిస్తున్న వారు ఎప్పటికప్పుడు ఇలా మారుతూ వచ్చిన భూముల తాలూకు లావాదేవీలను రికార్డుల్లో పొందుపరచలేదు. రెవెన్యూ రికార్డుల్లో వివరాలు లేవనే కారణంతో చట్టబద్ధంగా భూమిని కలిగిన వ్యక్తికి యాజమాన్యపు హక్కులను నిరాకరించడానికి వీల్లేదు. గ్రామ, తాలుకా స్థాయిల్లో నీతి నియమాలు లేని కొందరు రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై రికార్డులను తారుమారు చేస్తున్నారు అని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

### పట్టాతో పూర్తి యాజమాన్యం

1.(ఎ) భూములపై ఏ ఏ డాక్యుమెంట్లు యాజమాన్యపు హక్కులు కల్పిస్తాయి? (బి) యాజమాన్యపు హక్కులను నిర్ధారించేందుకు రెవెన్యూ రికార్డుల్లో పొందుపరిచిన వివరాలు ప్రామాణిక రుజువులా.. ఒకవేళ కాకపోతే, యాజమాన్యపు హక్కును నిర్ధారించే సమయంలో ఆధారాలుగా పరిగణించే విలువ ఆ వివరాలకుందా.. పట్టా జారీకి ఉద్దేశించిన బోర్డ్ స్టాండింగ్ ఆర్డర్ (బీఎస్ఓ) 27 కింద జారీ అయిన పట్టా పూర్తి యాజమాన్యపు హక్కులను కల్పిస్తుంది. ఆంధ్ర ప్రాంతంలో 18-6-1954కు ముందు బీఎస్ఓ 15 కింద అసైన్‌మెంట్ ఇచ్చి ఉంటే, తెలంగాణ ప్రాంతంలో 25-7-1958కి ముందు లావణి నిబంధనల కింద పట్టా జారీ చేసి ఉంటే, అసైనీకి ఆ భూములపై పూర్తి యాజమాన్యపు హక్కులు ఉంటాయి. అంతేకాక ఆ భూములను బదలాయించే హక్కు కూడా అసైనీకి ఉంటుంది. అయితే ఏపీ అసైన్డ్ భూముల (బదలాయింపు నిషేధం) చట్టం 1977లోని సెక్షన్ 2 (1) ప్రకారం ఆ భూమి అసైన్డ్ భూమి అని మొదట రెవెన్యూ అధికారులు సంతృప్తి చెందకుండా, అసైన్‌మెంట్ రద్దు కోసం ఎటువంటి ప్రొసీడింగ్స్ జారీ చేయకూడదు.మార్కెట్ విలువ వసూలు చేసి లావణి పట్టా జారీచేసి ఉంటే, ఆ భూమిని ఎటువంటి ఆంక్షలు లేకుండా అమ్ముకునే హక్కు పట్టాదారునికి ఉంటుంది. ఎస్టేట్, ఇనాం భూముల విషయంలో రైత్వారీ పట్టాలు, అక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్లు యాజమాన్యపు హక్కును కల్పిస్తాయి. ఒకవేళ హైదరాబాద్ కౌలుదారు, వ్యవసాయ చట్టం 1950 కింద రక్షిత కౌలుదారులు అయితే వారు యాజమాన్యపు సర్టిఫికెట్లు కలిగి ఉంటే, అవి పూర్తి యాజమాన్యపు హక్కులను కల్పిస్తాయి. ఒకవేళ పట్టా లేకపోతే, యాజమాన్యపు హక్కులు నిర్దేశించేందుకు రెవెన్యూ రికార్డుల్లోని వివరాలే ఆధారం అవుతాయి.

### గ్రామ ఖాతాల్లో తదుపరి వివరాలు

పొందుపరిచేందుకు ఆంధ్రా ప్రాంతంలో ఎ-రిజిస్టర్/డైగ్లాట్, లెడ్జర్/చిట్టా, తెలంగాణ ప్రాంతంలో సేత్వార్, అనుబంధ సేత్వార్, వసూల్ బాకీ ప్రాథమిక ఆధారాలు అవుతాయి. ఆంధ్రా ప్రాంతంలో రెవెన్యూ రికార్డుల ఏకీకరణకు ముందు నంబర్ 1, నంబర్ 2 వీలేజ్ అకౌంట్లు (పాతవి), నంబర్ 3 అకౌంట్, అకౌంట్ నంబర్ 10-1, రిజిస్ట్రార్ ఆఫ్ హోల్డింగ్స్ యాజమాన్యపు హక్కుల నిర్ధారణకు ఆధారం. అలాగే తెలంగాణ ప్రాంతంలో పహాణి పత్రిక, చౌఫాస్లా, ఫైసల్ పట్టీ, ఖాస్రా పహాణీలు ఆధారం. పట్టాదారు పాసు పుస్తకాల చట్టం 1971 కింద గ్రామ ఖాతాల ఏకీకరణ జరిగిన తరువాత, ముద్రించిన డైగ్లాట్ లేదా ఎ-రిజిస్టర్, విలేజ్ అకౌంట్ 1, అకౌంట్ 2, నంబర్ 3 రిజిస్టర్, విలేజ్ అకౌంట్ నెం 4, రిజిస్ట్రార్ ఆఫ్ హోల్డింగ్స్ తగిన రెవెన్యూ రికార్డులవుతాయి.రెవెన్యూ రికార్డుల్లోని వివరాలపై రెండు వైరి వర్గాలు ఆధారపడుతుంటే, ప్రాథమిక రికార్డులైన ఎ-రిజిస్టర్, రికార్డ్ ఆఫ్ హోల్డిం గ్స్‌లో ఏ వ్యక్తి పేరు నమోదై ఉంటుందో అతను, అతని వద్ద నుంచి ఆస్తిని కొనుగోలు చేసిన వ్యక్తి యాజమాని అవుతాడు. ఇటువంటి వివాదాలను పరిష్కరించేటప్పుడు రెవెన్యూ అధికారులు, న్యాయస్థానాలు అప్రమత్తంగా ఉండాలి. వైరి వర్గాలు చూపుతున్న సాక్ష్యాలను పరిశీలించడంతో పాటు పై చెప్పిన రికార్డుల్లోని వివరాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా ఓ నిర్ణయానికి రావాలి. ఒకవేళ ప్రైవేటు వ్యక్తులకు, ప్రభుత్వానికి మధ్య వివాదం ఉంటే, పై చెప్పిన రికార్డులు యాజమాన్యపు హక్కులను నిర్ధారించేందుకు ప్రాథమిక ఆధారాలవుతాయి. పోరంబోకు, సామాజిక ప్రయోజనాల కోసం ఉద్దేశించిన భూములన్నీ కూడా ప్రభుత్వానివే. నిరుపయోగ భూములు, అసెస్డ్, అనసెస్డ్ భూముల విషయంలో ఇటువంటి అభిప్రాయానికి తావు లేదు. నిరుపయోగ భూములు, అసెస్ట్, అనసెస్డ్ భూములపై వ్యక్తులెవరైనా హక్కులు కోరుతుంటే, ఆ వివాదాన్ని పరిష్కరించడానికి రికార్డుల్లో ఆర్ఎస్ఆర్ వివరాలు సరిపోవు. ఇటువంటి వివాదాల పరిష్కారానికి ఇతర రెవెన్యూ రికార్డులను పరిగణనలోకి తీసుకోవాలి.

### 12 ఏళ్లు స్వాధీనంలో ఉంటే యాజమాన్య హక్కు

2. ఎంతో కాలంగా ఆస్తి స్వాధీనంలో ఉన్నట్లు బహుళ రిజిస్టర్డ్ అమ్మకపు లావాదేవీలు ప్రతిబింబిస్తుంటే, దాని ఆధారంగా ఆస్తిపై యాజమాన్యపు హక్కు ఉన్నట్లు భావించవచ్చా?పట్టా లేని భూమి ఓ వ్యక్తి స్వాధీనంలో 12 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం ఉంటే, బీఎస్ఓ-31 పేరా 7 ప్రకారం ఆ భూమిని తన పేరు మీద బదలాయించాలని ఆ వ్యక్తి కోరవచ్చు. ఆ భూమికి సంబంధించి బహుళ అమ్మకపు లావాదేవీలు జరిగి ఉంటే, యాజమాన్యపు హక్కులు కోరేందుకు అవి ఆధారం అవుతాయి. ఇటువంటి సమయాల్లో ఆ భూమిపై వివాదాలు తలెత్తితే, ఆ భూమి తమదేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత వైరి వర్గంపై లేదా ప్రభుత్వంపై ఉంటుంది. రిజిస్టర్డ్ అమ్మకపు లావాదేవీలు జరిగినా కూడా చాలా కేసుల్లో ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యపు హక్కులను ప్రభుత్వం నిరాకరిస్తూ వస్తోంది. ఇటువంటి కేసుల్లో ఆ భూమిపై హక్కులు తమవేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఎక్కువగా ఉంటుంది. భూమి తనదేనని నిరూపించుకునే సాక్ష్యాలను ప్రభుత్వమే చూపాల్సి ఉంటుంది.

### ఆర్ఎస్ఆర్ ప్రామాణికం కాదు

3. రీ సర్వే అండ్ రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్), టౌన్ సర్వే ల్యాండ్ రిజిస్టర్ (టీఎస్-ఎల్ఆర్) లలోని వివరాలు యాజమాన్యపు హక్కులను నిర్దేశించేందుకు ప్రామాణికమా.. రీ సర్వే అండ్ రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్) లో డాట్లు అంశం తరచుగా అటు కోర్టులను, ఇటు కక్షిదారులను ఏళ్ల తరబడి ఇబ్బంది పెడుతోంది. చాలా కేసుల్లో పట్టాదారు/ఇనాందారుకు ఉద్దేశించిన కాలమ్‌ను ఖాళీగా వదిలివేయడం లేదా డాట్లు పెట్టడం చేస్తున్నారు. ఆర్ఎస్ఆర్ అనేది యాజమాన్యపు హక్కులను నిర్దేశించేందుకు ఉద్దేశించిన డాక్యుమెంట్ కాదు. పట్టాదారు కాలమ్‌ను ఖాళీగా వదలడం, డాట్లు పెడుతుండటంపై ప్రభుత్వం వివరణ ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఆర్ఎస్ఆర్‌ను, అందులో పొందుపరిచిన వివరాలను నిశ్చయాత్మక ఆధారాలుగా పరిగణనలోకి తీసుకుని యాజమాన్యపు హక్కును నిర్ధారించటానికి వీల్లేదు. యాజమాన్యపు హక్కును నిర్ధారించేందుకు ఉన్న పలు రెవెన్యూ రికార్డుల్లో ఒకటిగా ఆర్ఎస్ఆర్‌ను పరిగణించాలి. ఆర్ఎస్ఆర్ రికార్డుల్లో భూమి ప్రభుత్వ భూమిగా చూపుతుంటే, అది పట్టా భూమి కాదని అనుకోవాల్సిన పనిలేదు. దాని అర్థం ఇనాం భూమి కాదని మాత్రమే. ఆర్ఎస్ఆర్‌లో పట్టాదారు కాలమ్‌ను ఖాళీగా వదిలివేయడం లేదా డాట్లు పెట్టి ఉంటే ప్రభుత్వ భూమిగా భావించకూడదు. పట్టాదారు పాసు పుస్తకాల చట్టం 1971 చట్టానికి ముందు, తరువాత జారీ చేసిన పట్టా, రెవెన్యూ రికార్డుల్లో పొందుపరిచిన వివరాల ఆధారంగా ప్రైవేటు వ్యక్తి ఆ భూమిపై యాజమాన్యపు హక్కులను కోరవచ్చు. ఈ హక్కులతో ప్రభుత్వం విభేదిస్తుంటే, దానిపై సంబంధిత సివిల్ కోర్టును ఆశ్రయించాలి. టౌన్ సర్వే ల్యాండ్ రిజిస్టర్ (టీఎస్ఎల్ఆర్) లో పొందుపరిచిన వివరాలు యాజమాన్యపు హక్కును నిర్ధారించేందుకు ప్రామాణిక ఆధారం కాదు.

### వివాదముంటే సర్కారు కోర్టుకెళ్లాలి

యాజమాన్యపు హక్కులపై వివాదం నమ్మదగినదైతే, భూ ఆక్రమణల చట్టం 1905 కింద భూమిని ఖాళీ చేయించేందుకు ప్రొసీడింగ్స్‌ను పబ్లిక్ రోడ్లు, వీధులు, వంతెనలు, సముద్రపు ఒడ్డు తదితరాలు భూముల్క్ కాకుండా మిగిలిన భూముల యాజమాన్య హక్కుల విషయంలో ఓ వ్యక్తి లేవనెత్తిన వివాదం నమ్మదగినదైతే, ఆ భూములపై భూ ఆక్రమణ చట్టం 1905 కింద ప్రొసీడింగ్స్ జారీ చేయడడానికి వీల్లేదు. ఆ వ్యక్తి కోరుతున్న యాజమాన్యపు హక్కులతో ప్రభుత్వం విభేదిస్తుంటే.. సివిల్ కోర్టును ఆశ్రయించి యాజమాన్యపు హక్కులు పొందవచ్చు.

చిక్కులన్నీ ఆర్ఎస్ఆర్ డాట్లతోనే

ఎన్నోఏళ్ల నుంచి అటు కోర్టులను, ఇటు కక్షిదారులను ఆర్ఎస్ఆర్‌లో డాట్లు ఇబ్బంది పెడుతూవస్తున్నాయి. అధికారులు చాలా కేసుల్లో పట్టాదారు/ఇనాందారు కోసం ఉద్దేశించిన కాలమ్‌ను ఖాళీగా వదిలివేయడం లేదా అందులో డాట్లు పెట్టడం చేస్తూ వస్తున్నారు. అధికారులు ఇలా ఎందుకు చేస్తున్నారో ప్రభుత్వం చెప్పడం లేదు. లోతైన విశ్లేషణ చేస్తే మూడు కారణాల వల్ల అధికారులు అలా చేస్తున్నారని ఈ కోర్టు భావిస్తోంది. 1. ఆర్ఎస్ఆర్‌లు తయారు చేసే సర్వే సిబ్బందికి వాస్తవంగా భూమి ఎవరికి చెందినదనే విషయాలు, ఇతర సమాచారం అందుబాటులో లేకపోవడం, 2. రీసర్వే సమయంలో భూమి ఎవరిదో వారు ఆ గ్రామం విడిచి వెళ్లిపోవడం. 3.ఆర్ఎస్ఆర్‌లో పట్టాదారు కాలమ్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఉన్న కాలమ్‌ను పూరించకపోవడం. అలా అసంపూర్తిగా వదిలేసిన డాక్యుమెంట్ ఆధారంగా ఆ భూమి పట్టాదారుకు చెందినది కాదని లేదా రైతుకు చెందినది కాదని చెప్పడం సరికాదు. అదే సమయంలో అది ప్రభుత్వ భూమి అని చెప్పడం కూడా సమంజం కాదు. నా అభిప్రాయం ప్రకారం పట్టాదారు కాలమ్‌ను ఖాళీగా వదిలివేయడం లేదా అందులో డాట్లు పెట్టడమంటే, భూమిని ఎవరైతే సాగు చేస్తున్నారో ఆ వ్యక్తికి సంబంధించిన సమాచారం లేదని అర్థం. అటువంటి కేసుల్లో, భూమిని సాగు చేస్తున్న వ్యక్తికి పట్టా జారీ చేసి ఉండి, అతని పేరు పట్టాదారు కాలమ్‌లో లేకపోతే, ఆ భూమిని ప్రభుత్వ భూమి అనొచ్చా.. ఎంతమాత్రం ప్రభుత్వ భూమి అనడానికి వీల్లేదు. ఆర్ఎస్ఆర్‌కు ప్రభుత్వమే సంరక్షకురాలు. కాబట్టి ఆర్ఎస్ఆర్‌లోని పట్టాదారు కాలమ్‌ను ఎందుకు పూరించలేదో చెప్పాల్సిన బాధ్యత దానిపై ఉంది అని జస్టిస్ నాగార్జునరెడ్డి తన తీర్పులో పేర్కొన్నారు.ఈ తీర్పు ప్రకారం అసైన్డ్ ల్యాండ్ గాని డాటెడ్ గాని కొనుగోలు చేసి ఉంది 12 సంవత్సరాలు సాగులో ఉంటే సంబంధిత రైతుల పేరిట సంబంధిత రెవిన్యూ అధికారులు (ఆర్వోఆర్) పట్టదారు పసుపుస్తకం మంజూరు చేయాలి. సంబంధిత అధికారులు మంజూరు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయని యడల సివిల్ కోర్టులో కలెక్టర్, రివిన్యూ డివిజనల్ అధికారి మరియు తహశీల్దార్ మీద డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ దావా వేసుకోవచ్చాని న్యాయవాది ఎస్.ఆర్. ఆంజనేయులు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట టౌన్, జూన్ 05(తీన్మార్ న్యూస్):**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట గ్రీన్ క్లబ్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్, కన్వీనర్ రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట మినీ ట్యాంక్ బండ్ వద్ద సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ ఆధ్వర్యంలో రూపొందించిన 365 పర్యావరణ సూక్తుల పుస్తకాన్ని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఏటా హరితహారం కార్యక్రమం నిర్వహిస్తూ కోట్లాది మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అటవి విస్తీర్ణం పెంచడానికి సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అటవి ప్రాంతం తక్కువగా వుండడం వలన భూతాపం పెరిగి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా చెట్ల పెంపకం భారీ ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. భూమి మీద మనుషులు మాత్రమే పర్యావరణ నాశనానికి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట సభ్యులు పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గ్రీన్ క్లబ్ సభ్యులు మీలా మహదేవ్, తోట శ్యామ్ ప్రసాద్, ముప్పారపు నాగేశ్వరరావు, సెక్రటరీ డాక్టర్ తోట కిరణ్, ట్రెజరర్ ఉప్పల శ్రవణ్, న్యాయవాదులు గోంద్రాల అశోక్, తల్లమల్ల హస్సేన్, చల్లా లక్ష్మి ప్రసాద్, నల్లపాటి మమత, బంగారు పద్మ, కందిబండ వాణి, ముప్పారపు విజయ, డాక్టర్ శరీష తదితరులు పాల్గొన్నారు.



## ఆశాలకు పారితోషకాలు కాదు 18 వేల ఫిక్సడ్ వేతనం నిర్ణయించాలి

- సి ఐ టి యు డిమాండ్



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్):

గత 18 సంవత్సరాలుగా పనికి తగిన పారితోషకాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నలగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నలగొండ పట్టణంలోని పానగల్లు, మాన్యం చల్క, లైన్ వాడ, రాములబండ పీహెచ్సీల ముందు ధర్నాలు నిర్వహించి మెడికల్ ఆఫీసర్లకు, ఆశ నోడల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని డిమాండ్ చేశారు. టీబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని కోరారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్కులవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని, 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, జిల్లా ఆస్పత్రిలో ఆశాలకు రెస్టులు ఏర్పాటు చేయాలని ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని, ఆశలకు ప్రసూతి సెలవు ఇవ్వాలని, అర్హత కలిగిన ఆశలను ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వేర్వేరు చోట్ల లో జరిగిన ధర్నాలలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్య నారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రేమలత, వీరభద్రమ్మ, కవిత శోభారాణి, మంగమ్మ, కాశమ్మ, ఇందిరా, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ని కాల్చి చంపుతానని బెదిరించిన యంపి సోయం బాబురావు

- చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి
- జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్

సూర్యాపేట టౌన్, జూన్ 05(తీన్మార్ న్యూస్):



పాస్టర్స్ ని తుపాకితోకాల్చి చంపుతానని బెదిరించిన అదిలాబాదు బిజెపి ఎంపీ సోయం బాబురావు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా ఎస్పీకి వారు వినతి పత్రానందించి మాట్లాడుతూ అకారణంగా శాంతియుతంగా ఉన్న పాస్టర్లను తుపాకితో కాల్చి చంపుతానని పాస్టర్లను భయాందోళన గురి చేయడం, రాష్ట్రములో మత సామ రష్యన్తో హిందూ క్రైస్తవులు కలిసిమెలిసి ఉంటున్నారని వారి మధ్య చిచ్చుపెట్టడం బాధాకరమన్నారు. పాస్టర్స్ ని బెదిరించిన ఎంపీపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ మామిడి సాంసన్, బిషప్ ఏజే సామిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు, రేవ, ఎస్ జాకబ్ రెవ,చంద్రశేఖర్, మీసాల గోవర్ధన్, మీసాల ప్రభుదాస్, మత్తయి, కరుణాకర్, సామెల్, కిరణ్, దుర్గం ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

- బొంతు రాంబాబు,ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు,జెఎన్ యూ పూర్వ విద్యార్థి

ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్):




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా,వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఖమ్మం జిల్లా కేంద్రంలో సుందరయ్య భవన్ లో 3వ రోజు "విద్యార్థులు-రాజకీయాలు" అనే అంశంపై మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు, జెఎన్ యూ పూర్వ విద్యార్థి, ప్రస్తుత రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు క్లాస్ భోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశంలో నవ,యువ విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు మలినమయ్యాయనీ, రాజకీయ అవినీతి పెరిగిందనీ, ప్రజల సమస్యలు మరిచి దోపిడీకి పాల్పడుతున్నారనీ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు విద్యార్థులు నూతన స్వచ్ఛమైన రాజకీయాల్లోకి రావాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలలో విద్యార్థి సంఘం ఎన్నికలు లేని కారణంగానే ఈరోజు యూనివర్సిటీలలో ఉన్నత విద్య దిగజారిందని అన్నారు. రాష్ట్ర యూనివర్సిటీలలో విద్యార్థుల పాత్రను శూన్యం చేసి, పాలకమండలి ఇష్టారీతిన ప్రభుత్వ అనుకూల నిర్ణయాలు చేస్తూ విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. అనంతరం మధ్యాహ్నం కులం-శాస్త్రీయ అవగాహన అనే అంశాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు బోధించారు. దేశంలో కులం పుట్టుక, చారిత్రక నేపథ్యం వివరించారు. శిక్షణా తరగతుల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, శ్రీకాంత్ వర్మ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బుర్ర వీరభద్రం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాయి, సైదా, పర్వీన్, శైలజా, ప్రశాంత్ రెడ్డి, మంద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగంలో తెలంగాణ టాప్











- జాతీయ తలసరి వినియోగంపై 69.40 శాతం ఎక్కువ
- స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టించిన అద్భుతం
- రాష్ట్ర ఏర్పాటుతో చీకట్లు మాయం
- చీకట్లో మగ్గుతారని హెచ్చరించిన వారు చికట్లోకి
- 7,778 మేఘావాట్ల ఉత్పత్తి నుండి 18,567 మేఘావాట్లకు పెరిగిన ఉత్పత్తి
- ఉమ్మడి రాష్ట్రంలో పీక్ డిమాండ్ లో 13,000 మేఘావాట్లు
- ఒక్క తెలంగాణా రాష్ట్రంలో నమోదు అయిన పీక్ డిమాండ్ 14,700 మేఘావాట్లు
- ఎక్కడి నుండైనా తెలంగాణాకు ట్రాన్స్ మిషన్ వేసులు బాటు
- తొమ్మిదేళ్లలో సాధించిన విద్యుత్ విజయాలు
- ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు 24 గంటల నిరంతర విద్యుత్ నిదర్శనం
- మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్):

విద్యుత్ వినియోగంలో తెలంగాణా యావత్ భారతదేశంలోనే మొదటి స్థానంలోనే నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి వెల్లడించారు. జాతీయ తలసరి వినియోగంతో పోల్చి చూసినట్లయి తెలంగాణా రాష్ట్రంలో 69.40 శాతం విద్యుత్ ను ఎక్కువగా వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టించిన అద్భుతం విద్యుత్ రంగంలో విజయాలు అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్దిఉత్సవాలలో బాగంగా సోమవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని వట్టిఖమ్మం పహాడ్ 400/220/132 సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ విజయాలపై నిర్వహించిన విద్యుత్ ప్రగతి సభకు మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిఎస్ఎస్పిడిసిఎల్ డిఈ శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్ పి వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ గౌడ్, యంపిపి రవీందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు ఎస్ పి డి సి ఎల్ సి యి పాల్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి జగదీష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యుత్ ప్రగతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటుతో చీకట్లు మాయం అయ్యాయని తమస్సుల నుండి ఉషస్సులను సృష్టించిన ఘనత ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే నన్నారు. ఉద్యమ సమయంలో నిండు సభలో నాటి పాలకులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే చీకట్లో మగ్గుతారంటూ తెలంగాణా సమాజంలో గుబులు పుట్టించిన వారే చీకట్లోకి పోయరని ఆయన ఎద్దేవాచేశారు. రాష్ట్రం ఏర్పడిన రోజున కేవలం 7,778 మేఘావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలతో ఆ ఉత్పత్తి 18,567 మేఘావాట్లకు చేరుకోవడమే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో పనిచేసే సిబ్బంది మొదలు యాజమాన్యాల వరకు అందరి శ్రమ ఉందని మంత్రి జగదీష్ రెడ్డి ప్రశంసించారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ లో పీక్ డిమాండ్ సమయంలో 13,000 మేఘావాట్లు ఉండగా ఇప్పుడు ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే పీక్ డిమాండ్ సమయంలో నమోదు అయిన 14,700 మేఘావాట్లే విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతికి అద్దం పడుతుందన్నారు. యావత్ భారతదేశం నుండి తెలంగాణకు విద్యుత్ ట్రాన్స్ మిషన్ కు తగిన వెసులు బాటు ఉందని ఆయన తెలిపారు. 2014 కు పూర్వం ఎందుకు 24 గంటల ఇవ్వలేక పోయారు. అది ఇప్పుడు ఎలా సాధ్యం అయిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచన చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంక్షోభంతో ఎండి పోయిన పంట పోలాలూ తట్టుకోలేక రైతుల ఆత్మహత్యలు దాంతో కుటుంబ సభ్యుల ఆత్మక్షోభ ఒక వైపు క్రాప్ హాలిడేస్ తో రోడ్డెక్కిన పారిశ్రామిక వేత్తల ఆందోళనలతో అట్టుడికి పోయిన దుర్భర పరిస్థితుల నుండి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసేదాక చేరుకున్నాం అంటే అది ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనా విదానమే నన్నారు. అటువంటి మహానేత ముఖ్యమంత్రి కేసీఆర్ తోమ్మిదేళ్లలో సాధించిన అభివృద్ధి ఏమిటో అని లువిమర్శలు చేసే వారికి విద్యుత్ రంగం లో సాధించిన విజయాలు చెంపపెట్టు లాంటిదన్నారు.

# కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి 2.65 లక్షల కోట్లు కేటాయించాలని ధర్నా






నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్):

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 2.65 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు %దీనిఎబ%, బికేఎంయు, ఏ ఐ ఏ దబ్ల్యు యు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లోడంగి శ్రవణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, మహిళ కూలీలా జిల్లా కన్వీనర్ దండంపల్లి. సరోజ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించకుండా, పని దినాలను తగ్గిస్తూ కూలీల వ్యతిరేక ప్రభుత్వంగా వ్యవహరించడం జరుగుతుందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్లో 2.65 లక్షల కోట్లు కేటాయించి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల ఫోటోలు రెండుసార్లు అప్లోడ్ చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సొంత ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని వారు కోరారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఎండలను దృష్టిలో పెట్టుకొని నల్లగొండ జిల్లాలో కూలీలకు సమ్మర్ అలవెన్స్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ ఉషయ్య, కాగితపు వెంకన్న, ఎస్కే షరీఫ్, విశ్వనాధుల లెనిన్, గండమల్ల రాములు, మన్నె బిక్షం, గుండాల సత్తయ్య, మేకల బిక్షం, సివర్ల లింగస్వామి, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు రాష్ట్రంగా ఏపీ

విజయవాడ, జూన్ 3 (తీన్మార్ న్యూస్) :

ఇంధన పొదుపు ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా అవతరించింది. ఇంధన సంరక్షణ, సామర్థ్య చర్యలు అమలు చేయడం ద్వారా రూ. 4 వేల కోట్లకు పైగా ఆదా చేసింది. గత నాలుగు నుండి ఐదేళ్లలో ఇంధన శాఖ పొదుపు చర్యల ద్వారా రూ.4,088 కోట్ల విలువైన సుమారు 5600 మిలియన్ యూనిట్ల(ఓఆ) విద్యుత్ ను ఆదా చేసింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం డిమాండ్ 66 వేల మిలియన యూనిట్లలో 25 శాతం ఆదా చేయగలదు. రాష్ట్ర ఇంధన శాఖ 2030 నాటికి 11 వేల మిలియన్ యూనిట్లు ఆదా చేయడానికి ఎనర్జీ ఎఫిషియన్సీ చర్యలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని యోచిస్తోంది. అంటే సంవత్సరానికి 1700 మిలియన్ యూనిట్లను ఆదా చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకుంది. ఇంధన పొదుపు సామర్థ్యాన్ని వెలికి తీసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్కారు అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రత్యేకంగా ఎనర్జీ కన్జర్వేషన్(ఇఅ) సెల్ లను రూపొందించినట్లు ఏపీ ఇంధన పరిరక్షణ మిషన్ సీఈవో ఎ. చంద్రశేఖర రెడ్డి తెలిపారు.'విద్యుత్ ను సమర్థవంతంగా వాడటాన్ని ప్రోత్సహించడం, విద్యుత్ వాడకాన్ని, బిల్లులను వీలైనంత వరకు తగ్గించడమే ఎనర్జీ ఎఫిషీయన్సీ సెల్స్ ప్రధాన ఉద్దేశం. దీని వల్ల అన్ని శాఖలపై ఆర్థిక భారం తగ్గుతుంది. నివాస సముదాయాల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఎకో నివాస్ సంహిత కోడ్ ను తీసుకువచ్చేందుకు యోచిస్తోంది. ఇంధన సామర్థ్య నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు గాను, ఖఎ పథకం కింద కొత్త పరిశ్రమల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది' అని ఏపీఎస్ఈసీఎం మాజీ సీఈవో చంద్రశేఖర రెడ్డి తెలిపారు.దేశంలోనే అత్యుత్తమ ఎనర్జీ ఎఫిషీయంట్ రాష్ట్రాల్లో ఏపీ ఒకటని, సమీప భవిష్యత్తులో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఏపీఎస్ఈసీఎం మాజీ సీఈవో చంద్రశేఖర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలు పెరుగుతుండటం వల్ల వచ్చే ఏదేళ్లు అత్యంత వేడిగా ఉంటాయని నివేదికలు చెబుతున్నట్లు చంద్రశేఖర రెడ్డి గుర్తు చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో ఎనర్జీ ఎఫిషీయంట్ 50 శాతం దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎకాలజీ, ఎకానమీ, జీవన నాణ్యతకు ప్రయోజనం చేకూర్చడంలో ఎనర్జీ ఎఫిషియన్సీది ప్రధాన పాత్ర అని తెలిపారు. 2011-12 లో విద్యుత్ కోసం వేగంగా పెరిగిన డిమాండ్, డిమాండ్, సప్లై మధ్య అసమతుల్యత వల్ల రాష్ట్ర సర్కారు పొదుపు చర్యలు తక్షణ ప్రాతిపదికన అమలు చేసినట్లు తెలిపారు. 2011లో ఎనర్జీ కో-ఆర్డినేషన్ సెల్ మెంబర్ సెక్రటరీగా చంద్రశేఖర రెడ్డి నియమితులయ్యారు. ఆ తర్వాత ఏపీఎస్ఈసీఎం సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. తన నాయకత్వంలో ఇంధన పొదుపును సాధించడంలో ఉత్తమ పనితీరు కనబరిచారు. అలా భారత రాష్ట్రపతి నుంచి నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2022 తో సహా రాష్ట్రానికి ఐదు జాతీయ అవార్డులు రావడంలో కీలక భూమిక పోషించారు. జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను చంద్రశేఖర రెడ్డి మూడుసార్లు అందుకున్నారు. రాష్ట్రంలో రూ. 412 కోట్ల విలువైన 30కి పైగా ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రాజెక్టులను గుర్తించడంలో చంద్రశేఖర రెడ్డి కీలక పాత్ర పోషించారు.

## ఏపీలో పెరిగిన అండర్ గ్రౌండ్ వాటర్

విజయవాడ, జూన్ 3 (తీన్మార్ న్యూస్) :

ప్రస్తుత నీటి సంవత్సరంలో రాష్ట్రంలో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. నీటి సంవత్సరం జూన్ 1తో ప్రారంభమై మరుసటి ఏడాది మే 31తో ముగుస్తుంది. ప్రస్తుత అంటే 2022?23 నీటి సంవత్సరం మరో మూడురోజుల్లో ముగియనుంది. రాష్ట్రంలో ప్రస్తుత నీటి సంవత్సరంలో నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సగటున 967 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 1,046.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.వర్షాలు సమృద్ధిగా కురవడం.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసంరక్షణ చర్యల వల్ల రికార్డు స్థాయిలో వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకింది. భూగర్భజలాలు 961.42 టీఎంసీలయ్యాయి. ఇందులో సాగు, తాగు, గృహ తదితర అవసరాలకు 913.35 టీఎంసీలు వినియోగించుకోవడానికి వీలు ఒదని భూగర్భజలవనరుల అధికారులు లెక్కగట్టారు.కానీ నీటి సంవత్సరం ముగింపు దశకు చేరుకునేటప్పటికి అంటే ఆదివారానికి కేవలం 263.13 టీఎంసీల భూగర్భజలాలను మాత్రమే ప్రజలు వినియోగించుకున్నారు. దీంతో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. జలసంరక్షణ చర్యల ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భంలోకి ఇంకేలా చేసి, భూగర్భజలాలను పెంచడంతోపాటు వాటిని పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భూగర్భజలాల పరిరక్షణలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అధికారవర్గాలు తెలిపాయి. అక్టోబర్ ఆఖరుకు వర్షాకాలం ముగిసిన తరువాత నవంబర్‌లో రాష్ట్రంలో భూగర్భజలాలు సగటున 6.13 మీటర్లలో లభ్యమయ్యేవి. రాష్ట్రంలో 15 లక్షల వ్యవసాయ బోరుబావులను భూగర్భజలవనరుల శాఖ జియోట్యాగింగ్ చేసింది.వాటికి అదనంగా మరో లక్షకుపైగా వ్యవసాయ బోరుబావులు ఉంటాయని అంచనా. భూగర్భజలమట్టాన్ని 1,806 పిజియోమీటర్ల ద్వారా భూగర్భజలవనరుల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు లెక్కిస్తూ పర్యవేక్షిస్తున్నారు. రబీలో, వేసవిలో సాగు, తాగు, గృహ అవసరాల కోసం బోరుబావుల నుంచి భారీ ఎత్తున ప్రజలు నీటిని తోడేశారు. తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 3.95 మీటర్ల మేర భూగర్భజలాలను తోడేయగా, నెల్లూరు జిల్లాలో అత్యల్పంగా 0.37 మీటర్ల మేర భూగర్భజలాలను వినియోగించుకున్నారు. వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 2.79, శ్రీసత్యసాయి జిల్లాలో 3.29 మీటర్ల మేర రబీలో భూగర్భజలాలను వినియోగించుకున్నారు. నవంబర్ నుంచి మే వరకు సగటున 2.54 మీటర్ల మేర భూగర్భజలాలను వాడుకోవడంతో భూగర్భజలమట్టం 8.67 మీటర్లకు పడిపోయింది. నీటి సంవత్సరం ముగిసేటప్పటికి రాష్ట్రంలో సగటున 8.67 మీటర్లలో భూగర్భజలా లు లభ్యమవుతున్నాయి. బాపట్ల జిల్లాలో కనిష్ఠంగా 3.59 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండగా.. ఏలూరు జిల్లాలో గరిష్ఠంగా 20.95 మీటర్ల లోతుకు వెళ్తేగానీ భూగర్భజలాలు దొరకని పరిస్థితి.వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 7.84, శ్రీసత్యసాయి జిల్లాలో 8.35 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండటం గమనార్హం. జూన్ 1 నుంచి కొత్త నీటి సంవత్సరం 2023?24 ప్రారంభమవుతుంది. గతేడాదిలానే ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాల నేపథ్యంలో.. భూగర్భజలాలు పుష్కలంగా పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వైసీపీ గూటికి కేశినేని...

విజయవాడ, జూన్ 3 (తీన్మార్ న్యూస్) :

బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యవహారం తీవ్ర స్థాయిలో చర్చనీయాశంగా మారింది. వరుసగా ఆయన చేస్తున్న కామెంట్స్‌తో ఆయన పార్టీ మారతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కేశినేని నాని బెజవాడ నుంచి వరుసగా రెండు సార్లు తెలుగు దేశం పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించారు. ఆయన వ్యవహారం ఆది నుంచి రాజకీయాల్లో చర్చకు దారితీస్తోంది. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ఉద్దేశించి గతంలో ఆయన హాట్ కామెంట్స్ చేశారు. అవి కూడా వైరల్ అయ్యాయి. అంతే కాదు ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబుకు స్వాగతం చెప్పే క్రమంలో కూడా ఆయన అనుచితంగా ప్రవర్తించారు. టీడీపీ పార్లమెంట్ సభ్యులంతా చంద్రబాబును కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం చెప్తే కేశినేని నాని మాత్రం తిప్పి కొట్టారు. అప్పట్లో అదో సంచలనంగా మారింది. అధినేత ముందే అసహనం వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో నాని చుట్టూ ప్రచారాలు కమ్ముకున్నాయి. అధినేత అంటే లెక్కలేకుండాపోయిందంటూ, నానిని కేంద్రంగా చేసుకొని సొంత పార్టీకి చెందిన నాయకులే పోస్ట్‌లు పెట్టారు. అప్పుడే పార్టీని వీడుతున్నారంటూ ప్రచారం జరిగింది. అయితే ఆ తరువాత చంద్రబాబు కేశినేని నాని కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొనటంతో అంతా సైలెంట్ ఐపోయింది.కేశినేని నాని ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులతో టచ్‌లోకి వెళుతున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ప్రజాప్రతినిదులు ఎదురు పడినప్పుడు పలకరించుకోవటం సహజం. అయితే అధికారిక కార్యక్రమాల్లో మాత్రం అధికార పార్టీ, ప్రతిపక్ష నేతలు దూరంగా ఉంటారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు . అంతే కాదు తాను పార్లమెంట్ సభ్యుడిగా నిధులు ఇచ్చాను కాబట్టి పాల్గొంటున్నాను అంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రతిపక్షం నేతలు పాల్గొనటం పెద్ద నేరం కాదు. అదో సంప్రదాయం. ఇందులో తప్పుపట్టాల్సిన పని లేదు. కానీ రాజకీయలపై సొంత పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్సే దుమారాన్ని రేపుతున్నాయి. పార్లమెంట్ సగ్మెంట్ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజకీయంగా నాని క్లోజ్‌గా ఉంటున్నారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక అరుణ్ కుమార్‌తో అధికారిక కార్యక్రమంలో పాల్గొని నాని కామెంట్స్ చేశారు. పనిలో పనిగా మైలవరం నియోజకవర్గానికి చెందిన శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్‌తో కూడ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను స్వతంత్రంగా పోటీ చేస్తానేమో అంటూ నాని వ్యాఖ్యలు చేయటం తీవ్ర దుమారాన్ని రాజేశాయిపార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని వైఎస్ ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాసుకొని తిరగడంతో పార్టీ మార్పుపై పుకార్లు మొదలయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బెజవాడ పార్లమెంట్ స్థానం నుంచి నాని పోటీ చేస్తారంటూ పొలిటకల్ వాట్సాప్ గ్రూపుల్లో తిరుగుతోంది. మరి కొందరైతే ఆదివారం తన అభిమానులతో సమావేశం పెట్టారని, ఆ రోజే తేలిపోతుందంటున్నారు. వీటిపై నానిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తే బిగ్గరగా నవ్వారు. చాలా బాగుందంటూ స్పందించారు.

**పార్టీలోకి ఆహ్వానించిన అయోధ్య రామిరెడ్డి**

విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నానిపై వైసీపీ రాజ్యసభ ఎంపీ అయోధ్య రామిరెడ్డి ప్రశంసల జల్లులు కరిపించారు. కేశినేని నాని చాలా మంచి వ్యక్తి అని, ఆయన వైసీపీలోకి వస్తే ఆహ్వానిస్తామని తెలిపారు. మొన్న కేశినేని నానిపై నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పొగడ్తలు కురిపించారు. ఈలోపే వైసీపీ ఎంపీ అయోధ్య రామిరెడ్డి ప్రశంసించడం ఆసక్తికరకంగా మారింది. ప్రతిపక్ష టీడీపీకి చెందిన కేశినేని నానిపై అధికార వైసీపీ నేతలు వరుసపెట్టి ప్రశంసలు కురిపించడం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.కేశినేని నాని వైసీపీలో చేరాలని ఆ పార్టీ నేతలు ఆహ్వానించడం ఇప్పుడు బెజవాడ పాలిటిక్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. విజయ వాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎవరితోనైనా కలుస్తానని, అభివృద్ధి కోసం వైసీపీ నేతలతో కూడా కలిసి పనిచేసేందుకు సిద్ధమని కేశినేని నాని ఇటీవల చేసిన వ్యాఖ్యలు టీడీపీ వర్గాలను అసంతృప్తికి గురి చేశాయి. ఈ తరుణంలో నానిపై వైసీపీ నేతలు ప్రశంసలు కురిపిస్తుండటం, తమ పార్టీలో చేరాలని ఆహ్వానించడంతో తెలుగు తమ్ముళ్లలో కన్‌ఫ్యూజన్ నెలకొంది. కేశినేని నాని, వైసీపీ నేతల మధ్య జరుగుతున్న ప్రశంసల ఎపిసోడ్ ఎటువైపు దారి తీస్తుందనే చర్చ టీడీపీలో జరుగుతోంది. కొంతకాలంగా చంద్రబాబుతో కేశినేని నానికి కాస్త గ్యాప్ ఏర్పడింది. తన తమ్ముడు కేశినేని చిన్నికి చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తుండటంతో నాని అసంతృప్తితో ఉంటున్నారు. దీంతో చంద్రబాబుకు దూరంగా ఉంటూ వస్తోన్నారు. గతం లో చంద్రబాబు, టీడీపీని విమర్శిస్తూ నాని చేసిన ట్వీట్లు వివాదాస్పదంగా మారాయి. కృష్ణా జిల్లాలో పలువురు నేతలతో నానికి పొసగడం లేదు. ఇవి అధిష్టానం దృష్టికి వెళ్లడంతో నానిపై చంద్రబాబు సీరియస్ అయినట్లు కూడా ప్రచారం జరిగింది. వచ్చే ఎన్నికల్లో నానికి ఎంపీ టికెట్‌పై కూడా ఎలాంటి క్లారిటీ రావడం లేదు. చిన్నికి టికెట్ కేటాయిస్తారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీడీపీలో నాని అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు.

# నేడు గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి

ఎస్పి బాలసుబ్రహ్మణ్యం నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడాడు. అతడి పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. బాలసుబ్రహ్మణ్యం 1946, జూన్ 4 న నెల్లూరు జిల్లా కోనేటమ్మపేట గ్రామంలో సాంప్రదాయ శైవ తెలుగు బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు జన్మించాడు.అతన్ని ఎస్పీబీ అని కూడా పిలవడం కద్దు. అభిమానులు ఆయనను ముద్దుగా బాలు అని పిలుస్తారు. 1966 లో పద్మనాభం నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకుడిగా అతని ప్రస్థానం ప్రారంభమైంది. తర్వాత మరిన్ని అవకాశాలు తలుపు తట్టాయి. మొదట్లో ఎక్కువగా తెలుగు, తమిళ చిత్రాల్లో పాటలు పాడే అవకాశాలు వచ్చాయి. చాలా మంది నటులకు వారి హావభావాలకు, నటనా శైలికి అనుగుణంగా పాటలు పాడేవాడు.1969 లో మొదటిసారిగా నటుడిగా కనిపించిన ఈయన తర్వాత కొన్ని అతిథి పాత్రల్లో నటించాడు. తర్వాత అనేక తమిళ, తెలుగు చిత్రాల్లో సహాయ పాత్రలు పోషించాడు. ప్రేమ (1989), ప్రేమికుడు (1994), పవిత్రబంధం (1996), ఆరో ప్రాణం (1997), రక్షకుడు (1997), దీర్ఘ సుమంగళీ భవ (1998) మొదలైనవి ఆయన నటించిన కొన్ని సినిమాలు. బాలు డబ్బింగ్ ఆర్టిస్టుగా అనేకమంది కళాకారులకు గాత్రదానం చేశాడు. కమల్ హాసన్, రజనీకాంత్, సల్మాన్ ఖాన్, విష్ణువర్ధన్, జెమిని గణేశన్, గిరీష్ కర్నాడ్, అర్జున్, నగేష్, రఘువరన్ లాంటి వాళ్ళకి గాత్రదానం చేసాడు.సినిమాల్లోనే కాక టి.వి రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ గాయకులను పరిచయం చేశాడు. ఇవి కాకుండా ఈటీవీలో ప్రసారమైన స్వరాభిషేకం లాంటి కార్యక్రమాల్లో తన గానాన్ని వినిపించాడు.అతను కేంద్ర ప్రభుత్వం నుండి 2001 లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2011 లో పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారం అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రపభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నారు. భారతీయ భాషల్లో ఆయన సుమారు 40 వేలకు పైగా పాటలు పాడాడు. అత్యధిక పాటలు రికార్డు చేసిన గాయకుడిగా ఆయన పేరిట ఒక రికార్డు ఉంది.ఆయన సుదీర్ఘ ప్రస్థానంలో 6 జాతీయ పురస్కారాలు, 6 ఫిల్మ్ ఫేర్ దక్షిణాది పురస్కారాలు, ఒక ఫిల్మ్ ఫేర్ పురస్కారం అందుకున్నాడు. 1979 లో వచ్చిన సంగీత ప్రధానమైన శంకరాభరణం చిత్రానికి ఆయనకు జాతీయ పురస్కారం లభించింది. రెండు సంవత్సరాల తర్వాత ఆయనకు 1981 లో బాలీవుడ్ లో ప్రవేశించి ఏక్ దూజే కేలియే చిత్రానికి గాను రెండోసారి పురస్కారాన్ని అందుకున్నాడు. తర్వాత సాగర సంగమం (1983), రుద్రవీణ (1988) చిత్రాలకు జాతీయ పురస్కారాలు అందుకున్నాడు. 25 సార్లు ఉత్తమ గాయకుడిగా, ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్టుగా, ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలు అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నాడు 2020 ఆగస్టు 5 న ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తనకు కోవిడ్-19 వ్యాధి సోకినట్టు ప్రకటించాడు. చికిత్స నిమిత్తం చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చేరాడు. ఆ తరువాత కరోనా తగ్గినప్పటికీ ఇతర శ్వాసకోశ సమస్యలు ఏర్పడి ఆరోగ్యం విషమించడంతో ఎక్మో, వెంటిలేటర్ సాయంతో చికిత్స కొనసాగించారు. 2020 సెప్టెంబరు 25 న మధ్యాహ్నం 1.04 లకు బాలు తుదిశ్వాస విడిచాడు. 2020 సెప్టెంబరు 26న తిరువళ్ళూరు జిల్లాలోని రెడ్ హిల్స్, తామరపాకం లోని ఆయన వ్యవసాయం క్షేత్రంలో తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరిగాయి. 2021లోమరణానంతరం కేంద్ర ప్రభుత్వం బాలుకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

# రైల్వేల చరిత్రను మార్చేసిన మోడీ సర్కార్

ముంబై , జూన్ 3 (తీన్మార్ న్యూస్) :

తొమ్మిదేళ్ల కాలంలో భారతదేశం ఒక గేమ్ ఛేంజర్‌గా మారిన వేగం, స్థాయిలో మౌలిక సదుపాయాల కార్యాచరణను చూసింది. ఫలితంగా దేశంలో రోడ్డు, రైలు, నీరు, వాయు కనెక్టివిటీ పెరిగింది. భారతదేశం మొత్తం మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు, మల్టీమోడల్ కనెక్టివిటీని మెరుగుపరచడం కోసం మోదీ పాలనలోని మంత్రిత్వ శాఖలు, సంబంధిత విభాగాలలో సమగ్ర ప్రణాళిక కోసం ఒక ప్రత్యేకమైన, పరివర్తనాత్మక విధానాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ప్రారంభించింది. వందేభారత్ రైళ్లు 'మేక్ ఇన్ ఇండియా' విజయగాథకు ప్రతీకగా నిలిచిన నేడు. గత తొమ్మిదేళ్లలో 74 విమానాశ్రయాలను నిర్మించి, అమలు చేయడం మన ముందున్న ఆశావహులకు సంకేతం. ఒకవైపు భారతీయ రైల్వేలు 100 శాతం విద్యుదీకరణ దిశగా పయనిస్తుంటే.. మన జాతీయ రహదారుల నిర్మాణం మార్చి 2014లో 91,287 కి.మీల నుంచి ప్రస్తుతం దాదాపు 1,45,155 కి.మీలకు పెరిగింది. భారతదేశం ఇన్‌స్టాల్డ్ పవర్ జనరేషన్ కెపాసిటీ 66 శాతం పెరిగింది. గత తొమ్మిదేళ్లలో ఇంధనంపై వ్యయం 4.5 రెట్లు పెరిగింది. మన రైల్వేల విషయానికి వస్తే, భారతదేశంలోని ధమనుల నెట్‌వర్క్, అనేక ఆకట్టుకునే గణాంకాలు గుర్తుకు వస్తాయి. 272 శాతం పెరుగుదల, రైల్వే ట్రాక్‌ల విద్యుదీకరణ 548 శాతం మెరుగుదల, 16, కోచ్ ఫ్లీట్‌కు ప్రయాణ వేగం, సౌకర్యాన్ని పెంచడానికి మరో 289 కోచ్‌లు జోడించబడుతున్నాయి. ఈ విశేషమైన ఉదాహరణలలో గతి శక్తి ఉత్తమంగా కనిపిస్తుంది. మెట్రో రైళ్లు ? సామూహిక రవాణాలో విప్లవాత్మక మార్పులు 20 నగరాల్లో సుమారు 845 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గాలు పనిచేస్తున్నాయి వివిధ నగరాల్లో సుమారు 991 కిలోమీటర్ల మెట్రో రైలు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి మెట్రో రవాణా నెట్‌వర్క్ ఉన్న నగరాలు 2014లో 5 నుండి 20కి పెరిగాయి. రైల్వే మౌలిక సదుపాయాల్లో ప్రపంచ స్థాయి ఆదర్శ స్టేషన్ పథకం కింద ఇప్పటివరకు 1,218 రైల్వే స్టేషన్లు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 1,275 రైల్వే స్టేషన్‌లు అభివృద్ధి చేయబడుతున్నాయి భారతీయ రైల్వే బ్రాడ్ గేజ్ నెట్‌వర్క్‌లోని అన్ని మానవ రహిత లెవల్ క్రాసింగ్‌లు తొలగించబడ్డాయి

భారతీయ రైల్వేలోని 173 రైల్వే స్టేషన్‌లకు ఎస్కలేటర్లు

**ప్రమాదాలు తగ్గించేందుకు 'కవచ్'..**

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడంతోపాటు రైలు ప్రమాదాలను అరికట్టడంపై దృష్టి సారించామని రైల్వే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. "రైల్ ప్రమాదాలను సహించకుండా, రైల్వేలలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. భద్రతకు తీవ్ర ముప్పుగా ఉన్న మానవరహిత రైల్వే క్రాసింగ్‌లను తొలగించేందుకు మంత్రిత్వ శాఖ పనిచేసింది" అని అధికారి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్ల పూర్తి చేసుకుంది. దీనిపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. ప్రధాని మోదీ రాజకీయాల దిశను మార్చారు.. రైల్వేల చిత్రపటాన్ని మార్చేశారు.. 60 ఏళ్లలో 30 వేల కి.మీలు కూడా లేని రైలుమార్గం గత 9 ఏళ్లలో 35 వేల కి.మీలుగా మారింది. 9 సంవత్సరాల క్రితం, ప్రతిరోజూ మొత్తం 3 నుండి 4 కి.మీ కొత్త ట్రాక్‌లు తయారు చేయబడ్డాయి. ఇప్పుడు ఈ సంఖ్య 14 కి.మీ.కు పెరిగింది. నేడు, రెవెల్ స్టేషన్‌లో పరిశుభ్రత, టాయిలెట్ సౌకర్యాలు ఇప్పటికే ఉన్నాయి." 2014కి ముందు ఈశాన్య రైల్వేలకు రూ. 2,000 కోట్లు కేటాయించగా, మోదీ ప్రభుత్వంలో ఈ కేటాయింపు రూ.10,200 కోట్లకు పెరిగింది. రైల్వేలు అన్ని విధాలా ఊపందుకున్నాయి.టెక్నాలజీ , టెలికామ్‌లో చూస్తే, 5ఉ గత 8 నెలల్లో రెండు లక్షల సైట్‌లుగా మారింది. ఇతర దేశాలతో పోలిస్తే, 4 సంవత్సరాలలో లక్ష సైట్‌లు, పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం, ఇది వేగంతో ఉంది. 5ఉ ఇన్‌స్టాల్ చేయబడుతోంది, ఒక నిమిషంలో కొత్త టవర్ ప్రత్యక్ష ప్రసారం కానుంది. దేశంలో దాదాపు 350 జిల్లాలు కవర్ చేయబడ్డాయని అన్నారు కేంద్ర మంత్రి.

# నేనే నెంబర్ వన్-ఎలాన్ మస్క్

వాషింగ్టన్, జూన్ 3 (తీన్మార్ న్యూస్) :

టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా మారారు. ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను దాటి ఫస్ట్ ప్లేస్‌లోకి దూసుకెళ్లారు. గత కొన్నాళ్లుగా మస్క్ మామ సంపద పెరిగింది. అదే సమయంలో, బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఆస్తుల విలువ తగ్గింది. పారిస్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో, బెర్నార్డ్ ఆర్నాల్ట్‌కు చెందిన ఎల్వీఎంహెచ్ కంపెనీ షేర్లు 2.6 శాతం క్షీణించాయి. ప్రపంచంలోని టాప్-500 రిచ్చెస్ట్ పీపుల్ లిస్ట్ అయిన బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అగ్రస్థానం కోసం ఈ ఏడాది ఎక్కువ పోటీ కనిపించింది. కొన్నిసార్లు ఎలాన్ మస్క్, మరికొన్నిసార్లు బెర్నార్డ్ ఆర్నాల్ట్ టాప్-1 పొజిషన్‌లోకి వచ్చారు. ఈ ఏడాదిలో ఎక్కువ కాలం పాటు బెర్నార్డ్ ఆర్నాల్ట్ పైచేయి సాధించగా, ఎలాన్ మస్క్ రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.ఫ్రెంచ్ వ్యాపార దిగ్గజం బెర్నార్డ్ ఆర్నాల్ట్ వయస్సు 74 సంవత్సరాలు. గత ఏడాది డిసెంబర్‌లో, మస్క్‌ను దాటి ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు అయ్యారు. ప్రపంచ ప్రసిద్ధ లగ్జరీ బ్రాండ్‌లను ఉత్పత్తి చేసే ఎల్వీఎంహెచ్ కంపెనీ ఆర్నాల్ట్ సొంతం. లూయిస్ విట్టన్, ఫెండి, హెన్నెస్సీ సహా చాలా బ్రాండ్‌లు బెర్నార్డ్ ఫ్యాక్టరీ నుంచి బయటకు వస్తాయి. బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ ప్రకారం, చైనా వంటి ముఖ్యమైన మార్కెట్‌లో ఆర్థిక వృద్ధి మందగమనంతో, లగ్జరీ ఉత్పత్తుల రంగం దిగాలు పడింది. ఆ ఎఫెక్ట్‌తో, ఏప్రిల్ నుంచి ఎల్వీఎంహెచ్ షేర్లు సుమారు 10 శాతం పడిపోయాయి.ఒకానొక సమయంలో, బెర్నార్డ్ ఆర్నాల్ట్ నికర విలువ ఒకే రోజులో 11 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయింది. పారిస్ స్టాక్ ఎక్స్ఛేంజీలో, బుధవారం ట్రేడింగ్‌లో ఎల్వీఎంహెచ్ షేర్ల నష్టం కారణంగా మొత్తం ఆస్తుల విలువలో 5.25 బిలియన్ డాలర్లు తగ్గింది. ఇప్పుడు, బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొత్తం ఆస్తుల విలువ 186.6 బిలియన్ డాలర్లు. ప్రస్తుత పతనం కంటే ముందు ఎల్వీఎంహెచ్ షేర్లు రాణించడంతో ఈ ఏడాదిలో ఈ కుబేరుడి సంపద 24.5 బిలియన్ డాలర్లు పెరిగిందితాజాగా, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడి కిరీటం నెత్తికెత్తుకున్న ఎలాన్ మస్క్ నికర విలువ 192.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం, ఎలాన్ మస్క్ మొత్తం ఆస్తులు బుధవారం నాడు 1.98 బిలియన్ డాలర్లు పెరిగాయి. ఈ ఏడాది అతని మొత్తం ఆస్తుల విలువ 55.3 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు బాగా పుంజుకోవడంతో మస్క్ సంపద పెరిగింది. మస్క్ మామ మొత్తం ఆస్తుల్లో 71 శాతం వాటా టెస్లా షేర్ల నుంచే వస్తుంది. ఈ షేర్లు ఈ సంవత్సరంలో 66 శాతం ర్యాలీ చేశాయి.

# నేడు ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్

భారీగా ఏర్పాట్లు చేసిన నిర్మాణసంస్థ ముఖ్య అతిథిగా చిన్నజీయర్ స్వామి రాక 'ఆదిపురుష్' విడుదల కోసం భారతీయులే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 16నయ చిత్రం విడుదల కాబోతోంది. ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ ఫిక్స్ అయినప్పటి నుంచీ సోషల్ మీడియాలో ఈ చిత్రం గురించే చర్చ జరుగుతోంది. తొలుత విడుదలైన టీజర్‌తో పూర్తి నెగటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం ట్రైలర్, శ్రీరామ్ పాట విడుదల కాగానే సినిమాపై బజ్ పెరిగింది. ఇప్పుడు సోషల్ మీడియా మొత్తం ఈ సినిమా పోస్టర్‌లతోనే హల్‌చల్ చేస్తోంది. ప్యాన్ ఇండియా స్టార్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆరో తేదిన మంగళవారం తిరుపతి వేదికగా గ్రాండ్‌గా నిర్వహించడానికి నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేసింది. ప్రభాస్ సినిమా కావడంతో ఈవెంట్‌కు మరింత గ్రాండియర్ తీసుకురావడానికి ముఖ్య అతిథిగా ఎవరు హాజరవుతున్నారు అంటూ అభిమానుల్లో ఆసక్తి పెంచుతూ రెండ్రోజులుగా చిత్ర బృందం ఆసక్తికర పోస్టులు చేసింది. ఆ అతిథి ఎవరో తెలియజేస్తూ నిర్మాణ సంస్థ ట్వీట్ చేసింది. మంగళవారం తిరుపతిలో జరగనున్న ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి అతిథిగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం ట్వీట్ చేసింది. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రభాస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనబోతున్నారు. వేదికపైకి ప్రభాస్ ఎంట్రీ ప్రత్యేకంగా ప్లాన్ చేశారని తెలుస్తోంది. రామాయణం ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ రాముడిగా, కృతీసనన్ జానకిగా, లంకేశ్‌గా సైఫ్ అలీఖాన్ నటించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఈ వేడుక జరగనుందని తెలుస్తోంది. అందుకే చినజీయర్‌స్వామిని ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ వేడుకలో దాదాపు 200 మంది సింగర్స్, 200 మంది డ్యాన్సర్లు ప్రదర్శన ఇవ్వనున్నారు. ఓంరౌత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు సంగీతం అందించిన సంగీత దర్శకుల్లో ఒకరైన అతుల్ ముంబయి నుంచి తిరుపతికి బైక్‌పై రానున్నారు. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా ఉండనుందని ఇండస్ట్రీ వర్గాల టాక్. దాదాపు రూ. 600 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కించారు.




# ప్రశాంత్‌నీల్‌కు ఎన్టీఆర్ బర్త్‌డే గిఫ్ట్

నాటుకోడి పులుసు పంపిన ఎన్టీఆర్ 'కేజీఎఫ్' సినిమాతో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ తెలుగులోనూ ప్రభాస్‌తో సినిమాచేస్తున్నాడు. ఆదివారం ప్రశాంత్ నీల్ తన పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్నాడు. ఆయన బర్త్ డే సందర్భంగా సోషల్ మీడియాలో విషెస్ వెల్లువెత్తాయి. ప్రశాంత్ నీల్ కోసం నాటుకోడి పులుసు పంపించిన తారక్.. ఫోటో వైరల్ అయ్యాయి. అలాగే ప్రభాస్ సలార్ సెట్లో శనివారం అర్ధ రాత్రి ప్రశాంత్ పుట్టన రోజును ఘనంగా సెలబ్రేట్ చేశాడు. దానికి సంబంధించిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. టాలీవుడ్ స్టార్లు రామ్ చరణ్, తారక్ లు కూడా సోషల్ మీడియా వేదికగా విషెస్ ను తెలియజేశారు. ఇక తారక్ ఏకంగా నాటు కోడి పులుసు పంపించి బర్త్ డే ట్రీట్ ఇచ్చాడు. ఈ విషయాన్ని ప్రశాంత్ నీల్ వైఫ్ లిఖిత రెడ్డి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేస్తూ.. థాంక్యూ అన్నయ్య అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇక దేవర తర్వాత ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన ప్రీ లుక్ పోస్టర్ కు విశేష స్పందన వచ్చింది. రగ్గడ్ లుక్ లో ఎన్టీఆర్ ని చూసి నందమూరి అభిమానులు ఫుల్ ఖుషీ అయ్యారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ప్రభాస్ తో సలార్ సినిమా చేస్తున్నాడు. ఇది పూర్తి కాగానే తారక్ సినిమాను పట్టాలెక్కించనున్నాడు.


# ఊపులో ఉన్న భోళా శంకర్

'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీసును దున్నేసిన చిరం జీవి ఈసారి 'భోళా శంకర్'గా అభిమానుల ముందు కొస్తున్నారు. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మాసివ్ యాక్షన్ ఎంట్టంలనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతు న్నారు. ఆగస్టు 11న 'భోళాశంకర్' ప్రేక్షకుల ముందు కు రానుంది. చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'భోళా శంకర్' నుంచి 'అదిరే స్టైల్ అయ్యా, పగిలే స్వాగ్ అయ్యా, యూఫోరియా నా ఏరి యా, హే భోళా మానియా' అంటూ సాగే తొలి గీతా న్ని ఆదివారం చిత్రబృందం విడుదల చేసింది. రామ జోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని మ హతి స్వర సాగర్ స్వరపరిచారు. రేవంత్ ఎల్వీ ఆలపి ంచారు. ఈ చిత్రంలో తమన్నా చిరంజీవికి జోడీగా నటిస్తున్నారు. కీర్తిసురేశ్ చిరుకు చెల్లెలుగా కనిపిం చనున్నారు. రామబ్రహ్మం సుంకర భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.




# మహాభారత్ సీరియల్ శకుని గుఫి పైంటాల్ కన్నుమూత

మహాభారత్ సీరియల్‌లో శకునిగా నటించిన నటుడు గుఫి పైంటాల్ (80) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజులుగా ఐసీయూలో ఉన్న గుఫి.. సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారని సమాచారం. గుఫి మరణవార్త తెలుసుకున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులు ఆయనకు సంతాపం తెలిపారు. 1975లో వచ్చిన రఫూ చక్కర్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆయన.. ఆ తర్వాత దిల్లాగి, దేశ్ పరదేశ్, సుహాగ్ వంటి సూపర్ హిట్ చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్నాడు. గుఫీ సినిమాలతో పాటు పలు టీవీ షోలలో కూడా నటించాడు. బహదూర్ షా జఫర్, కానూన్, ఓం నమః శివాయ, సీఐడీ, కోయి హై ద్వారకాధీష్ భగవాన్ శ్రీ కృష్ణ, రాధాకృష్ణ, జే కనియాలాల్ షోలలో కనిపించాడు. ఇక మహాభారత్ సీరియల్‌లో ఆయన చేసిన శకుని పాత్ర ప్రేక్షకుల్లో ఆయనకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. 80 సంవత్సరాల వయసున్న గుఫి పైంటాల్ కు ఓ కొడుకు, కోడలితో పాటు ఓ మనవడు ఉన్నారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు అంధేరి సబర్బన్‌లోని శ్మశానవాటికలో గుఫి అంత్యక్రియలు జరగనున్నాయి.





# బ్రో..మూవీలో ప్రత్యేక పబ్ సాంగ్

రకుల్ ప్లేస్‌లో ఊర్వశి రౌతేలా ఖాయం పవన్ కల్యాణ్, ఆయన మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'సముద్రఖని దర్శకత్వంలో జీ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశలో ఉంది. ఈ వారంలో పవన్, తేజ్‌లపై ఓ పబ్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రత్యేక గీతం కోసం తొలుత రకుల్‌ను సంప్రదించారని, ఆమె బాలీవుడ్ చిత్రాలతో బిజీగా ఉండడం, ప్రత్యేక గీతంలో నటించడం ఇష్టం లేకపోవడంతో సున్నితంగా తిరస్కరించిందని తెలుస్తోంది. ఇప్పుడీ పాట కోసం బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలను ఎంపిక చేశారని సమాచారం. అయితే ఆదివారం ఊర్వశి పవన్‌కల్యాణ్ నటించిన 'ఖుషి' సినిమా చూసింది. ఈ విషయాన్ని స్వయంగా ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీన్ని బట్టి 'బ్రో' ప్రత్యేక గీతానికి ఊర్వశి రౌతెల సై అన్నట్లే అనిపిస్తోంది. ఇప్పటికే ఆ పాటకు సంబంధించి పబ్ సెట్‌ను సిద్ధం చేశారని తెలుస్తోంది. ఈ పాటకు గణెలిశ్, భాను మాస్టర్ నృత్యరీతుల్ని సమకూర్చు తున్నారట. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ చిత్రం జులై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM